# గాయత్రీ దేవి రచనకు చిల్డ్రన్ బుక్ ట్రస్టు బహుమతి

పరేల్, మే 9 (న్యూస్‌టుడే): ఢిల్లీలోని చిల్డ్రన్ బుక్ ట్రస్టు బాల సాహిత్యం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో రచయిత్రి గాయత్రీ దేవికి బహుమతి లభించింది. వారసత్వం, సంస్కృతి విభాగంలో ఈమె రాసిన 'వాక్ విత్ హనుమాన్ టు బిల్డ్ యువర్ పర్సనాలిటీ' రచనకు బహుమతి లభించింది. ఈమెకు ఈ ట్రస్టు బహుమతి లభించడం ఇది మూడోసారి. వ్యక్తిత్వ వికాసానికి హనుమంతుడు ఎలా ఆదర్శమవుతాడో పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ రచన చేసినట్లు ఆమె తెలిపారు.



డాక్టర్ గాయత్రీ దేవి